# రేషనలైజేషన్ - కామన్ స్కూళ్ళు - ప్రభుత్వ ప్రతిపాదనలు

1. కామన్ స్కూలు :

(ఎ) 1. తరగతికి ఒక టీచరు. మొదటి దశలో 100 మంది పిల్లలకు (లేదా అంతకు తగ్గినా) 5 మంది టీచర్లు.

2. 150 మంది పిల్లలు దాటితే 5 + 1 టీచరు

3. 5 మందిలో ఒకరు ఇంగ్లీషు టీచరు

4. అనుబంధంగా బాల్యారంభ కేంద్రం

5. మరుగుదొడ్లు, మంచినీళ్ళు, ఫర్నిచర్, గ్రంథాలయం, దృశ్య శ్రవణ బోధనా సాధనాలు

6. ప్రత్యేక నైపుణ్యాల కోసం అకడమిక్ సపోర్టు

7. ఇంగ్లీషు టీచర్‌కు ప్రత్యేక శిక్షణ.

8. పంచాయతికి ఒక కామన్ స్కూలు. 100 మంది పిల్లలున్న స్కూళ్ళు ఎక్కువగా వుంటే అన్ని కామన్ స్కూళ్ళు.

**(బి) మినహాయింపులు :**

-- కాలువ, హైవే, రైల్వే రోడ్డు దాటవలసి వస్తే

-- మైనర్ మీడియం వుంటే

-- ప్రత్యేక ఎస్.సి., ఎస్.టి. కాలనీల్లో వుంటే

-- ప్రిమిటివ్ గిరిజనుల స్కూళ్ళయితే

-- పిల్లల్ని ఆధార్ ఆధారంగా లెక్కిస్తారు.

-- ఒక కి.మీ. పరిధిలోపు మరో స్కూలు వుండి పిల్లలు 30 మందికి తక్కువ వుంటే ఆ గ్రామ పంచాయతిలోని కామన్ స్కూలులో దాన్ని విలీనం చేస్తారు.

-- కామన్ స్కూలు గ్రామం మధ్యలో అందుబాటులో వుండాలి. అది ప్రాథమిక స్కూలు కావచ్చు, యు.పి. స్కూలు కావచ్చు.

-- కామన్ స్కూలుకు తప్పనిసరిగా భవిష్యత్ అవసరాలకు తగ్గట్లు స్థలం వుండాలి.

-- ఈ స్కూలులో బహుళ తరగతి బోధన వుండదు.

-- 30కి మించిన పిల్లలుండి 1 కి.మీ. లోపున మరో స్కూలు లేకపోతే అది అలానే కొనసాగుతుంది. దీనిలో 1 : 30 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి వుంటుంది.

-- ఎక్కడైనా అరుదైన సందర్భాల్లో కామన్ స్కూలులో 5 క్లాస్ రూములు లేకపోతే, 1. 2 తరగతుల్ని ఒక స్కూల్లో, 3, 4, 5 తరగతుల్ని కామన్ స్కూల్లో నిర్వహించ వచ్చు. ఎస్.ఎస్.ఏ. అదనపు తరగతుల్ని ప్రాధాన్యతా క్రమంలో దీనికి మంజూరు చేస్తుంది.

-- కామన్ స్కూళ్ళు 7747 కాగా విలీనం అయ్యేవి 7729. అదనంగా అవసరమైన టీచర్లు 14768.

## ప్రాథమికోన్నత పాఠశాలలు

(ఏ) -- 6, 7 తరగతుల్లో 35 కంటె తక్కువ పిల్లలు; 6, 7, 8, తరగతుల్లో 55 కంటె తక్కువ పిల్లలు వుండి 3 కి.మీ. లోపున మరొక యు.పి. స్కూలు వుంటే దీన్ని అందుబాటులో వున్న యు.పి. లేదా ఉన్నత పాఠశాలలో విలీనం చేయాలి.

-- కామన్ యు.పి. స్కూలుకు 1 నుంచి 8 తరగతులతో వుంటుంది.

-- 3 కి.మీ. లోపున మరో యు.పి. లేదా హైస్కూలు లేకుంటే విలీనం జరగదు.

-- కామన్ యు.పి. స్కూలులో బహుళ తరగతి బోధన వుండదు.

-- 5 మంది (ఒకరు ఇంగ్లీషు) టీచర్లు ప్రాథమిక తరగతులకు, 6, 7, 8 తరగతులకు నలుగురు సబ్జెక్టు టీచర్లు (గణితం/సైన్సు ఒకరు, ఇంగ్లీషు/సాంఘిక శాస్త్రం ఒకరు, తెలుగు/హిందీ ఒక్కొక్కరు) మొత్తం 9 మంది కనీస ఉపాధ్యాయులు ఉంటారు.

-- 200 మంది పిల్లలు మించితే అదనంగా మరొక స్కూలు అసిస్టెంటు వుంటారు. వీరిలో సీనియర్ హెచ్.యం.గా వ్యవహరిస్తారు.

(బి) **కామన్ యు.పి. స్కూలుకు** :

-- పూర్తి ఫర్నిచరు, మరుగుదొడ్లు, మంచినీళ్ళు సమకూరుస్తారు.

-- 1600 పుస్తకాలతో గ్రంథాలయం వుంటుంది.

-- దృశ్య శ్రవణ బోధనా పరికరాలు

-- బాల్యారంభ కేంద్రం

-- ఆంగ్ల ఉపాధ్యాయుడికి ప్రత్యేక శిక్షణ

-- పర్యవేక్షణా వ్యవస్థ, నైపుణ్యాభివృద్ధికి తగిన ఏర్పాట్లు

**(సి) మినహాయింపు :**

-- కాలువ, హైవే, రైల్వే లైను దాటవలసి వస్తే, ప్రిమిటివ్ గిరిజనుల స్కూలు అయితే, మైనర్ మీడియం పాఠశాల అయితే విలీనం వుండదు.

-- ఆధార్ ఆధారంగా పిల్లల్ని లెక్కిస్తారు.

-- దేషనలైజేషన్‌కు గురైన యు.పి. స్కూళ్ళు ప్రాథమిక పాఠశాలలుగా మారుతాయి. వాటికి ప్రాథమిక పాఠశాలల రేషనలైజేషన్ నిబంధనలు వర్తిస్తాయి.

-- మొత్తం 3859 యు.పి. స్కూళ్ళలో 2603 కామన్ స్కూళ్ళు కాగా 1266 విలీనం అవుతాయి.

ఉన్నత పాఠశాలలు

-- 75 లోపు పిల్లలుండి 3 కి.మీ. లోపు మరో ఉన్నత పాఠశాల వున్న హైస్కూళ్ళు విలీనం అవుతాయి.

-- పిల్లల సంఖ్యకు ఆధార్ ప్రాతిపదిక

-- ఇంగ్లీషు మీడియంలో పిల్లలు లేని స్కూళ్ళు 85. ఇవి పూర్తి తెలుగు మీడియం హైస్కూళ్ళుగా మారుతాయి. వాటికి 7+1 టీచర్లు వుంటారు.

-- 1 కి.మీ. లోపు వున్న సక్సెస్ పాఠశాలల్లో (881) ఒకటి తెలుగు, ఒకటి ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళవుతాయి.

-- ఉపాధ్యాయుల నుంచి ఆప్షన్ తీసుకొని ఇంగ్లీషు మీడియంకు ఆప్షన్ ఇచ్చిన వారిని ఇంగ్లీషు మీడియం స్కూళ్ళలో నియమిస్తారు.

-- ఇంగ్లీషు మీడియం టీచర్లకు తగిన శిక్షణ సామగ్రి సమకూరుస్తారు.

-- వీటికి 741 మంది ఉపాధ్యాయుల్ని సమకూరుస్తారు.

## ప్రాథమిక పాఠశాలలు

| | | |
|---|---|---|
| కామన్ స్కూళ్ళు | .. | 07747 |
| విలీనం అయ్యేవి | .. | 07729 |
| అదనంగా కావల్సిన టీచర్లు | .. | 14768 |

## హైస్కూళ్ళు

| | | |
|---|---|---|
| విలీనం అయ్యేవి | .. | 056 |
| ఇంగ్లీషు మీడియం రద్దయ్యేవి | .. | 085 |
| కేవలం ఇం.మీ.స్కూళ్ళుగా మారేవి | .. | 440 |
| ఇం.మీ. స్కూళ్ళయ్యేవి | .. | 448 |

## పాఠశాల విద్య – రేషనలైజేషన్ – కామన్ స్కూళ్ళు – కొన్ని గణాంకాలు

| | | |
|---|---|---|
| 1. | గ్రామ పంచాయతీలు | 12934 |
| | మున్సిపాలిటీలు | 41 |
| | మొత్తం | 12995 |
| 2. | కామన్ స్కూళ్ళు | 12995 |
| | కావల్సిన టీచర్లు (12995 × 5) | 64975 |
| | పిల్లలు (12995 × 100) | 1299500 |
| 3. | డి.ఐ.ఎస్.ఇ. ప్రకారం మొత్తం | |
| | ప్రాథమిక స్కూళ్ళ పిల్లలు | 1608397 |
| | ఆధార్ ప్రకారం పిల్లలు | 1455518 |
| 4. | ఒక్క ప్రైమరీ స్కూలు మాత్రమే గల పంచాయతిలు | 3456 |
| | కామన్ స్కూళ్ళు కొత్తగా పెట్టవల్సిన పంచాయతిలు | 9478 |
| | కామన్ స్కూళ్ళు కాగల యు.పి. స్కూళ్ళు | 1154 |
| | 9539 పంచాయతీల్లోని ప్రాథమిక పాఠశాలలు | 28431 |

| | |
|---|---|
| 1 కి.మీ. లోపున 30 కంటె తక్కువ పిల్లలున్న | |
| ప్రాథమిక స్కూళ్ళు | 15476 |
| కామన్ స్కూళ్ళు కాగలవి | 7747 |
| విలీనం అయ్యేవి | 7729 |
| ఈ కామన్ స్కూళ్ళకు కావల్సిన టీచర్లు (7747 × 5) | 38735 |
| వీటిలో పనిచేస్తున్న టీచర్లు | 23967 |
| అదనంగా కావల్సిన టీచర్లు | 14768 |

## యు.పి. స్కూళ్ళు

| | | |
|---|---|---|
| 1. | మొత్తం యు.పి. స్కూళ్ళు | 3869 |
| | 6, 7 తరగతులవి | 2372 |
| | 6, 7, 8 తరగతులవి | 1497 |
| | కామన్ స్కూళ్ళు కాగలవి | 2603 |
| | విలీనం అయ్యేవి | 1266 |
| 2. | 3 కి.మీ. లోపున వున్నవి | 1792 |
| | ఈ 1792 గల పంచాయతీలు | 1687 |
| | '0' పిల్లలు గలవి | 269 |
| | 6, 7 తరగతుల్లో 35 మంది లోపు పిల్లలు గలవి | 2372 |
| | 6, 7, 8 తరగతుల్లో 55 లోపు పిల్లలు గలవి | 1497 |

## హైస్కూళ్ళు

| | | |
|---|---|---|
| 1. | మొత్తం హైస్కూళ్ళు | 4979 |
| | విద్యార్థులు | 1603404 |
| | ఉపాధ్యాయులు | 70039 |
| | వీరిలో హెచ్.యం.లు | 4616 |

| | | |
|---|---|---|
| 2. | 75 లోపు పిల్లలు గలిగి 5 కి.మీ. లోపు హైస్కూలు లేనివి | 56 |
| | సక్సెస్ స్కూళ్ళు | 3415 |
| | ఇంగ్లీషు మీడియంలో పిల్లలు లేని సక్సెస్ స్కూళ్ళు | 85 |
| | 1 కి.మీ. లోపున గల సక్సెస్ స్కూళ్ళు | 881 |
| | 100కు మించిన ఇం.మీ. పిల్లలున్న హైస్కూళ్ళు | 1776 |
| | వీటిలో 3 కి.మీ. లోపున మరో హైస్కూలు గలవి | 1424 |
| | 100 లోపు ఇం.మీ. పిల్లలు గలవి | 1554 |
| | వీటిలో 3 కి.మీ. లోపున మరో హైస్కూలు గలవి | 1424 |